క్లుప్తంగా

గుడుంబా విక్రయిస్తే చర్యలు

ములుగు రూరల్: గుడుంబా తయారీ చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ సుధీర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఇంచర్ల గ్రామంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఇంచర్ల చెందిన నాగుల స్రవంతి, శానవేన పద్మలు గుడుంబా విక్రయిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. గతంలో వీరు గడుంబా అమ్మకాలు చేపడుతూ పట్టుపడడంతో బైండోవర్ చేశామని అన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి గుడుంబా విక్రయాలు చేపడుతున్న స్రవంతి, పద్మలను మెజిస్ట్రేట్ ఎదుట హజరుపరిచామని తెలిపారు. ఇరువురిని బైండోవర్ కాలపరిమితి ఒక సంవత్సరం ముగిసే వరకు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సైబర్ నేరాలపై ప్రజలకు ఎస్సై రమేష్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సెల్‌ఫోన్‌కు వచ్చే లింక్‌లను ఓపెన్ చేయరాదని, అవసరం ఉన్న వాటినే వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై సుబ్బారావు, సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని మరికాల, వెంగళరావుపేట గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను జెడ్పీటీసీ పాయం రమణ, ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న చిన్నారులను గ్రామస్తులు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద దివ్యాంగులకు ట్రైకార్‌సైకిల్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సెన్, ఎంపీటీసీ కొండపర్తి సీతదేవి, సర్పంచ్‌లు చిడెం యామిలి, సూరిబాబు, సీడీపీఓ ముత్తమ్మ, టీఆర్ఎస్ నాయకులు బాలసాని శ్రీను, అంగన్‌వాడీ సూపర్ వైజర్ పుష్పవతి, తదితరులు ఉన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

ఏటూరునాగారం: కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఖాజాపాషా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురంలో జరిగిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి కంటి వెలుగు శిబిరం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ప్రజలందరి కళ్లల్లో వెలుగులు నింపేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మౌనిక, అఫాలిమ్‌క్ దిలీప్, డీఈఓ రాజ్‌కుమార్, భాగ్య, ఆశ వర్కర్లు నాగమణి, స్వప్న, స్వరూప, కుమ్మరి చంద్రబాబు, బోజారావు, సలీం, కొండయ్య, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



ఎస్ఎస్‌తాడ్వాయి: ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ కూలీలకు సూచించారు. మండల కేంద్రంలోని తాడ్వాయిలోని రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు కూలీలు చేస్తున్న రోడ్డు పనులను బుధవారం అనిల్ పరిశీలించి కూలీలతో మాట్లాడారు. చెరువుల్లో పూడిక పనులు చేపట్టాలన్నారు. చెరువుల్లోని మట్టిని రైతులు ట్రాక్టర్ల ద్వారా పంట పొల్లాలో పోసుకోవాలని సూచించారు. ట్రాక్టర్ చార్జీలు రైతులే చెల్లించుకోవాలన్నారు. రోడ్ల పనులు, పంట కాల్వలు, చెరువుల్లో పూడికతీత పనులకు ఎక్కువ ప్రధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ బట్టు రఘుపతి ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

ములుగు రూరల్: ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహ్మద్‌గౌస్‌పల్లి శివారులో గల వాసుదేవ క్రషర్‌లో పని చేసేందుకు ఒరిస్సా రాష్ట్రం బాలేశ్వర్‌జిల్లా మిరిగిరి నీలగిరి గ్రామానికి చెందిన భీమా మాలిక్ (18) తన బాబాయి శశిధర్ నాయక్‌తో కలిసి ఈ నెల 21వ తేదీన వచ్చారు. అప్పటి నుంచి మిగతా కూలీలతో కలిసి పని చేసుకుంటున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం కాలకృత్యాల కోసం బయటికి వెళ్లిన భీమా మాలిక్ రాకపోవడంతో తన బాబాయి, తోటి కూలీలు క్రషర్ పరిసర ప్రాంతాలను వెతికారు. క్రషర్‌కు కొంత దూరంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తోటి కూలీలు క్రషర్ యజమానికి సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి బాబాయి శశిధర్‌నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

వెంకటాపురం(ఎం): వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు



ఏటూరునాగారం: నేలవాలిన వరి పంట



ఎస్ఎస్ తాడ్వాయి: ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు



అకాల వర్షం.. అపార నష్టం

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వరి పంటలు దెబ్బతిన్నాయి. ఆరుగాలం కష్టపడి పండించి కల్లంలో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. చేతికొచ్చిన వరి నేలవాలింది. దీంతో తీరాని నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయాలు పెట్టుబడి కోసం అప్పులు తెచ్చి వరి సాగు చేస్తే వర్షం నట్టింట ముచిందని కన్నీరు పెడుతున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పుల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ యాశాడపు మల్లయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథరావు, నాయకులు శంకరయ్య, సిద్ధబోయిన నర్సింగరావులు పరిశీలించారు. ప్రభుత్వం బాధిత రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వాజేడు: అకాల వర్షానికి అన్నదాతలు అయోమయంలో పడ్డారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కోసిన వరి మొదలు తడిసి ముద్దయ్యాయి. కొన్ని చోట్ల ఈదురు గాలికి వరి పంట నేలవాలింది. తడిసిన వరి మెదలు మొలకెత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. కమలాపురం నుంచి గోదావరి మీదుగా వెంకటాపురం(కె) వరకు వేసిన విద్యుత్ టవర్ లైన్లో ఒక టవర్‌కు డిస్క్ ప్రాబ్లం ఏర్పడింది. సమస్యను గుర్తించిన విద్యుత్ ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతు పనులను చేపట్టారు. వెంకటాపురం(కె) నుంచి వాజేడు వరకు ఉన్న 33/11 కేవి విద్యుత్ లైన్‌లో ఏర్పడిన మరమ్మతులను వాజేడు సిబ్బంది పరిష్కరించారు. విద్యుత్ సరఫరా లేక పోవడంతో వాజేడు మండల ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు పడ్డారు. ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మండల పరిధిలోని నాగారం గ్రామంలో పిడుగు పడినట్లు గుండేటి రాంబాయి తెలిపింది. పిడుగుపాటుకు పలువురి ఇళ్లల్లో టీవీలు కాలి పోయాయి.



ఎస్ఎస్ తాడ్వాయి: వర్షానికి నేలవాలిన వరి పంటను చూపిస్తున్న రైతులు

వెంకటాపురం (ఎం): మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి కురిసిన అకాలవర్షంతో నష్టపోయిన వరి పంటలను ములుగు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు శ్రీపాల్ బుధవారం పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతుల వివరాలు నమోదు చేసుకోవాలని ఏఈఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కల్యాణి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు కురెళ్ల రామాచారి, బుర్ర సమ్మయ్య, రైతులు మిల్కురి ఐలయ్య, రెడ్డి శంకర్, పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలో మంగళవారం రాత్రి కుర్షిన అకాల వర్షానికి వరి పంటలు పూర్తిగా నేలరాలాయి. బుట్టాయిగూడెం, చింతగూడెం, ముప్పనపల్లి, గూర్రేవుల, రాజన్నపేట, తుపాకులగూడెంతో పాటు మరి కొన్ని గ్రామాలల్లో భారీ వర్షం కురువడంతో రైతులు సాగు చేసిన పంటలు వరి, మిర్చి పంటుల దెబ్బతిన్నాయి. కల్లాల్లో పోసిన మిర్చి తడిసిపాయింది.

ఏటూరునాగారం: మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరి పంట నేలవాలింది. గంటలకుంట గ్రామంలో ఉంగయ్యకు చెందిన మట్టి ఇల్లు కూలిపోయింది. అలాగే చిన్నబోయినపల్లిలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి వైర్లు తెగిపోవడంతో మండలంలో సుమారు బుధవారం సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్‌శాఖ ఏఈ అశోక్, సిబ్బంది కలిసి విద్యుత్ వైర్లను పునరుద్ధరించారు. పంట దెబ్బతిన్న ప్రాంతాలను ఏఓ వేణుగోపాల్, ఏఈఓ రాజు పరిశీలించారు. అలాగే మిర్చి పంట కూడా తడవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.



వాజేడు: మరమ్మతు చేస్తున్న విద్యుత్ సిబ్బంది



ఏటూరునాగారం: కూలిపోయిన ఇల్లు

దెబ్బతిన్న పంటల పరిశీలన

మండలంలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడు సారయ్య అన్నారు. బుధవారం మండలంలోని గోగుపల్లిలో బీరెడ్డి నర్సింహరెడ్డి, ఎనుగుల మహేష్ వరి పంట దెబ్బతినడంతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎలకపెల్లి శ్రీను, గిలకత్తుల సమ్మయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

నష్టాన్ని పరిశీలించాలి

ములుగు: నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వడగళ్ల వానలతో చేతికి అందవచ్చిన వేలాది ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నష్టపోయిన పంటలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం అందించాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ప్రకృతి వైపరిత్యాల కారణంగా పంట నష్టం వాటిల్లుతుందని వెంటనే నష్ట నివారణకు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సీతక్క కోరారు.

కన్నాయిగూడెం: నష్ట పోయిన ప్రతీ రైతుకు చెల్లించాలని కాంగ్రెస్ కిషన్ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బు రమేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని తెలిపారు.

రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న చంద్రారెడ్డి

ములుగు రూరల్(గోవిందరావుపేట): అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలీన్లు అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు రామస్వామి, కోటేశ్వర్‌రావు, లెనిన్, నాగరాజు, వెంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న లక్ష్మీనారాయణ

మంగపేట: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రానికి చెందిన బొల్లా సుబ్బయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కు బీఆర్ఎస్ లక్ష్మీనారాయణ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న సుబ్బయ్యకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ జగదీష్ చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నూనె లింగయ్య, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్ నర్రా శ్రీధర్, మాజీ జెడ్పీటీసీ వైకుంఠం, మండల నాయకులు అఫ్జల్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఆయూబ్, కాటూరి సుగుణ, తిరుపతమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన వేలంపాటలు

మంగపేట: మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రావణం సత్యనారాయణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పర్యవేక్షకుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మూడవ సారి నిర్వహించిన బ్రహ్మోత్సవాల వేలం పాటలు బుధవారం ముగిశాయి. మే 01 నంచి 10 వరకు జరిగే స్వామివారి తిరుకల్యాణం బ్రహ్మోత్సవాలు(జాతర) సందర్భంగా ఏప్రిల్ 25 నుంచి మే 24 వరకు నెల రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయించేందుకు, కొబ్బరి ముక్కలు, పుట్టు వెంట్రుకలు పోగు చేసుకునే హక్కులు పొందేందుకు నిర్వహించిన వేలం పాటలను పాటదారులు గత ఏడాది కంటే తక్కుగా పాడటంతో రెండు దఫాలుగా వాయిదా పడిన విషయం విధితమే. దీంతో ఆయా వేలం పాటలకు బుధవారం మూడోసారి వేలం పాట నిర్వహించగా కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయించేందుకు ఆక రామకృష్ణ రూ.2.85,500లకు వేలం పాటను దక్కించుకోగా తలనీలాలు పోగు చేసుకునేందుకు జగిత్యాలకు చెందిన ప్రసాదం రాంబాబు రూ.4,00,516, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు చిరంజీవి రూ.15,000లకు దక్కించుకున్నట్లు ఆలయ ఈఓ సత్యనారాయణ తెలిపారు. ఆలయ ప్రాగణంలో వ్యాపారాలు నిర్వహించుకునే హక్కులు పొందేందుకు నిర్వహించి వేలం పాటల ద్వారా రూ.10,34,216 ఆదాయం సమకూరినట్లు ఈఓ వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ రెనోవేషన్‌కమిటీ చైర్మన్ ముకుంద, జూనియర్ అసిస్టెంట్ సీతారామయ్య, ఆలయ పూజారి రాఘవాచార్యులు, శేఖర్‌శర్మ, వన్‌కుమార్, ఈశ్వర్‌చంద్, ఆలయ సిబ్బంది శేషు, అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

దళారులకు విక్రయించి మోసపోవద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మణ్‌రావు

మంగపేట: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని మంగపేట రైతుసేవా సహకార సంఘం డైరెక్టర్ శిద్దశెట్టి లక్ష్మణ్‌రావు అన్నారు. మండలంలోని కమలాపురంలో శ్రీ హేమాచల లక్ష్మీ నర్సింహస్వామి(మ్యాక్స్ సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందేందుకు స్థానికంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకు రూ.2060, కామన్ గ్రేడ్ సీ రకానికి రూ.2040 మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జ్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, రైతులు రాంబాబు, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని లింగాల గ్రామంలో మంగళవారం పిడుగు పడి లింగాల గ్రామానికి చెందిన సుధాకర్, కాంతరావులకు చెందిన పది పశువులు పది మృతి చెందాయి. దీంతో బాధిత కుటుంబాలను జెడ్పీ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి బుధవారం పరామర్శించారు. పిడుగు పడి పశువులు మృతి చెందడం చాలా బాధకరమన్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానన్నారు. ఆమె వెంట ఊకే నాగేశ్వర్‌రావు ఉన్నారు.

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లికి చెందిన అలేటి రమేష్, అదే గ్రామానికి చెందిన దేవునూరి కృష్ణవేణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ బుధవారం పరామర్శించారు. రమేష్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ముడతనపల్లి మోహన్, గుండాల మొగిలి, శ్రీధర్, చిట్టిబాబు, మోహన్‌రెడ్డి, బుచ్చయ్య ఉన్నారు.

జేపీఎస్‌ల డిమాండ్లు నెరవేర్చాలి



ఏటూరునాగారం: ఎంపీపీకి సమ్మె నోటీస్ ఇస్తున్న కార్యదర్శులు



ఎస్ఎస్ తాడ్వాయి: ఎంపీడీఓకు సమ్మె నోటీస్ ఇస్తున్న కార్యదర్శులు

ఎస్ఎస్‌తాడ్వాయి: ప్రభుత్వం తమ డిమాండ్ల నెరవేర్చాలని కోరుతూ ఈనెల 28 నుంచి సమ్మె చేస్తున్నట్లు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాకు బుధవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నాలుగేళ్ల ప్రొబేషనరీ గడవులు ముగిసినప్పటికీ నేటికి తమను రెగ్యూలర్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు రాజేందర్, ఉపాధ్యక్షురాలు శారద, కార్యదర్శులు సతీశ్, భార్గవ్, ఆనంద్, మధు, రాజశేఖర్, ప్రశాంత్, రమేష్, భాగ్యారని పాల్గొన్నారు.

ఏటూరునాగారం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజుకు బుధవారం సమ్మె నోటీసులను అందజేశారు. అలాగే ఎంపీడీఓ కుమార్, సీఐ రాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీటీసీ శ్రీలతలకు కూడా సమ్మె నోటీసులను అందజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, సతీష్, అశోక్, సందీప్ మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 2019లో నియామకం అయ్యామని, జీఓ నంబర్ 26 ప్రకారం ఏప్రిల్ 11 వరకు ప్రొహిబేషన్ పూర్తి చేసుకున్నామన్నారు. తమను ప్రభుత్వం తరపున రెగ్యులర్ చేయాలన్నారు. ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసేందుకు తాము సిద్ధం అయ్యామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వెల్లడించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, మంజుల, రాజ్యలక్ష్మి, రంజిత్ కుమార్, హసీనా బేగం, నాగరాజు పాల్గొన్నారు.

సమ్మెకు సహకరించాలని వినతి

వాజేడు: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28 నుంచి తలపెట్టనున్న సమ్మెకు సహకరించాలని కోరుతూ వాజేడు ఎస్సై రేఖఅశోక్ కు గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. గ్రామ పంయాతీల్లో ప్రొహిబిషన్ కాలం 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అయినప్పటికీ తమను తెలంగాణ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయలేదని కార్యదర్శుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెను తలపెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా బుధవారం గౌట్ అఫీషియల్ వాట్సప్ యాప్ గ్రూపు నుంచి ఎగ్జిట్ అయ్యారు.



వాజేడు: ఎస్సైకి వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

పౌష్టికాహారం తప్పనిసరి



మాట్లాడుతున్న వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. మండల పరిధిలోని వీరభద్రవరం సబ్ సెంటర్‌ను బుధవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. పిల్లాలకు వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించాలలని అన్నారు. గర్భాధారణ సమయంలో ఐరన్ మాత్రలు, ఫోలిక్ యాసిడ్‌మాత్రలు తీసుకోవటం వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

ఏటూరునాగారం: మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీఓ కుమార్ బుధవారం ప్రకటించారు. కనీసం 10 మంది ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కూడా రాకపోవడంతో వాయిదా వేశారు. ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీడీఓ కుమార్ తోపాటు ఐసీడీఎస్, అగ్రికల్చర్, పంచాయతీ అధికారులు, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. ఒక శివాపురం సర్పంచ్ వంక దేవేందర్, ఆకులవారిఘణపురం ఎంపీటీసీ గుడ్ల శ్రీలత మాత్రమే హాజరయ్యారు.

ప్రజాప్రతినిధులు మునలం!

ఎంపీపీ అంతటి విజయతో ఎంపీటీసీలు ఏకభవించడం లేదని తెలుస్తోంది. ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల విషయంలో బీఆర్ఎస్ నాయకులు మాత్రమే పంచుకున్నారని, ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు కేటాయించలేదని మునలం నెలకొంది. ఈ విషయంపై ఎంపీపీ బీఆర్ఎస్ నాయకులతో సంప్రదింపులు చేయకపోవడం వల్లనే ఎంపీటీసీలకు సరైన నిధులు రావడం లేదని అలిగినట్లు సమాచారం. ప్రజలకు సేవ చేయాలని వచ్చిన ఎంపీటీసీలు కేవలం ఉత్సవ విగ్రహాల తీరుగా ఉన్నామని, గ్రామాల్లో ప్రజలు సమస్యలపై నిలదీస్తున్నారని, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు తమకు సహకరించడం లేదని ఉద్దేశ్యంతోనే సభకు రాలేదని తెలుస్తోంది.



ఖాళీగా ఉన్న కుర్చీలు

పనుల్లో వేగం పెంచాలి

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జెడ్పీటీసీ పాయం రమణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని పనులను వేగవంతం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంటి నాగరాజు, సర్పంచ్ చిడెం యామిలి తదితరులు ఉన్నారు.



గ్రంథాలయం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ